ప్రజాశక్తి

శనివారం 30 ఆగస్టు 2025 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

సస్యశ్యామల 'కుప్పం'

19 నియోజకవర్గాలు తాకుతూ..

10 రిజర్వాయర్లు నింపుతూ...

కుప్పం చేరుకున్న చంద్రబాబు, నేడు జలహారతి

కుప్పంలో ఆనందోత్సాహం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, కుప్పం

రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే...ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల.. కానీ ఇప్పుడు అది నిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగు దేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే...వాటిని ముందుకు తీసుకువెళ్లి ఆ కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999, జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ రోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి జరగలేదు. 2014 నుంచి నేటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరాయి.

హెచ్ఎన్ఎస్ఎస్‌కు నాడు అత్యంత ప్రాధాన్యం

హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు ఖర్చు పెట్టి చంద్రబాబు ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు గ్రహణం పట్టించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సీజన్‌లో ఎలాగైనా నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు.

హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను

2లో

తెలుగు భాషోద్యమ పితామహుడు 'గిడుగు'

స్ఫూర్తిదాయకంగా తెలుగుభాషా దినోత్సవం

2లో

వార్త తరువాయి..

సస్యశ్యామల 'కుప్పం'

నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది.

చిత్తూరు సస్యశ్యామలం

హంద్రీనీవా ఆయకట్టులో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. చిత్తూరు జిల్లాలో సాగు అంతా బోర్లపైనే ఆధారపడి ఉంది. 565 కి.మీ. మేర ఉన్న పుంగనూరు, నీవా, తంబళ్లపల్లి, కుప్పం, చింతపర్తి, ఎల్లుట్ల, వాయల్పాడు, సదుం బ్రాంచ్ కాలువలతో 1,86,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

పరమ సముద్రానికి కృష్ణా జలాలు

గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సిఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వనున్నారు. తరలి వచ్చిన కష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. జల హారతి కార్యక్రమంతో సిఎం వారి సంతోషాన్ని రైతులతో పంచుకోనున్నారు.

కుప్పం బ్రాంచ్ కెనాల్

215 క్యూసెక్కుల సామర్థ్యంతో 123 కి.మీ. పొడవున కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మించారు. రూ.197 కోట్లతో కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 8 మండలాల్లో ఈ కాలువ వెళు ంది. ఈ కాలువ ద్వారా 4 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వడమే కాకుండా...110 చెరువులు నింపడం ద్వారా 6,300 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టిఎంసిల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువుల అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది. ఈ ప్రాంత రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగనున్నాయి.

చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి -శాంతిపురం

కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం 6.45 గంటలకు శాంతిపురం మండలం డొంకుమార్పిపల్లి వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఆర్టీసి వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్‌బాబు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన శివపురం వద్ద ఉన్న స్వగృహానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. శనివారం 'పరమసముద్రం' వద్ద జలహారతి కార్యక్రమాల్లో సతీసమేతంగా పాల్గొని, బహిరంగసభలో ప్రసంగిస్తారు.



తెలుగు భాషోద్యమ పితామహుడు 'గిడుగు'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిడుగు' చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రాంధిక భాష వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వ్యవహారిక భాషోద్యమానికి పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు విశేష కృషి చేశారన్నారు. డిఆర్ఒ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్‌నాయక్, రోజ్‌మాండ్ పాల్గొన్నారు. పిల్లలు తెలుగులో చదవడం, రాయడం చేయాలన్నారు. ఇంగ్లీష్ మాధ్యమం రావడం వల్ల తెలుగులో మాట్లాడటం అనేది చాలా అరుదుగా కనిపిస్తుందన్నారు.

బైరాగిపట్టెడలోని మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బండి మధుసూదన్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు ఎం.మారుతీదేవి, ఎం.కుమార్, ఎం.అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో, కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సిఎల్ చెన్నారెడ్డి రచించిన ఆత్మీయ భావాలు, అంతరాత్మ ప్రబోధం, ముచ్చటపడిన మనస్సు శీర్షికన మూడు శత కవితా సంపుటాలను ఆవిష్కరించారు. తెలుగు భాష అధ్యాపకురాలు డాక్టర్ కె.వెంకట రమణమ్మ, అధ్యాపకులు డాక్టర్ పి.ప్రసాద్, సిఎల్‌చెన్నారెడ్డి

తిరుపతిలో..

బిఎన్ కండ్రిగలో..

పాల్గొన్నారు.

- **ఏర్పేడు** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మునికుమారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి బహుమతులను విద్యార్థులకు ప్రదానం చేశారు.
- **పుత్తూరు టౌన్‌లో...**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగింది. తెలుగు భాషతో పాటు ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పులేదని, తెలుగు భాషకు బదులుగా ఇతర భాషలు నేర్చుకోవడం అంటే జన్మనిచ్చిన తల్లికి అన్యాయం చేసినట్లేనని అన్నారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. తెలుగు మాధ్యమాన్ని పున్నప్రవేశపెట్టాలని, అధికార భాషగా అమలు చేయాలని, తెలుగు చలనచిత్రాల పేర్లు తెలుగులోనే ఉండాలని,ప్రైవేట్ కళాశాలల్లో తెలుగు ద్వితీయ భాషగా ఖచ్చితంగా అమలు చేయాలని తీర్మానాలను ఆమోదించారు.
- **నాగలాపురం** టిపికోట మోడల్ ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు వి.వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాతృభాషను వదిలిపెడితే మన మూలాలను కోల్పోయినట్లేనని అన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతపై వ్యాసరచన, పద్యపఠనం, పాటలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ షబానా పాల్గొన్నారు.
- **గూడూరు టౌన్‌లో..** ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు డిపార్టుమెంట్ అధ్యాపకురాలు డాక్టర్ ఝాన్సీవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టివి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌కె.శివప్రసాద్ పాల్గొన్నారు.
- **బిఎన్ కండ్రిగ** మండలం కళ్లివెట్టు ఉన్నత పాఠశాలలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి ఆధ్వర్యంలో తెలుగుతల్లి వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు సురేష్‌బాబు, దాసు, లక్ష్మయ్య, జగన్నాథం, మాధవీలత పాల్గొన్నారు.
- **వరదయ్యపాలెంలో** జడ్‌పి ఉన్నత పాఠశాల కారెపాకంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు మునెమ్మ, ఏడుకొండలయ్య అమ్మభాష ఔన్నత్యాన్ని వివరించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.
- **శ్రీకాళహస్తిలో** తెలుగు వెలగాలి.. తెలుగు నేల వర్ధిల్లాలి అంటూ టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్‌రావు అన్నారు. శ్రీకాళహస్తి ఎన్టీఆర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే గ్రంథాలను బహూకరించారు.
- **తడలో...** మండలం అండగుండాల గ్రామంలో ఎంపి మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో అలరించారు. పలుకుబడులు, సామెతలు, జాతీయాలు, పొడుపుకథలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు రఘురామయ్య, గ్రామసర్పంచి నీలా సుజాత పాల్గొన్నారు.
- **తిరుమలలో...** టిఎస్ఎన్ పురం శ్రీ చైతన్య పాఠశాలలోవిద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న, ఆర్ఐ డాక్టర్ మోహన్‌బాబు, ఎజిఎం సురేష్ పాల్గొన్నారు. విద్యార్థులు కవుల వేషధారణలో అలరించారు.

క్యాంపస్ : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శ్రీ క్రవారం తిరుపతి సాహితీ సంస్థల ప్రతినిధులు ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలహారం వేసి జేజేలు పలికారు. ఈ సందర్భంగా తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాకం నాగరాజ మాట్లాడుతూ ప్రజాదరణ కోల్పోయి కనుమరుగయ్యే పరిస్థితి తెలుగు భాషకు ఎదురు కావడం శోచనీయమన్నారు. తెలుగు భాష తెలుగు జాతి ప్రశస్తిని మన పిల్లలకు బోధపరచి వారిలో స్ఫూర్తి కలిగించడం ద్వారానే భాషకు భవిష్యత్తు ఉంటుందన్నారు. శంకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ డి మస్తానమ్మ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు ప్రజలకు ప్రాతఃస్మరణీయుడని భాషా సాహిత్య వికాసానికి ఆయన కృషి అనన్యమైనదని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు డాక్టర్ తమటం రామచంద్రారెడ్డి, భాషా ప్రియులు వి.జయరాం ప్రసాద్ వాకా ప్రసాద్, నాగయ్య కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.

స్వామీ... వినాయకా..! రూ.20 కోట్లు సమర్పయామి..!

తిరుపతిలో వాడవాడలా సంబరాలు / అన్నదానాలు, ప్రసాదాలు వితరణ / ఆదివారం పెద్దఎత్తున నిమజ్జనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలో వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటాయి.. కేవలం అలంకరణకే 12 కోట్లు వెచ్చించారు. మొత్తం నగరమంతా విగ్రహాలకు, ఉత్సవాలకు, అన్నదానాలు, ప్రసాదాలకు అన్నీ కలిపి రూ.20 కోట్లపైనే ఖర్చు చేసి ఉంటారని అంచనా. నగరంలో వాడవాడలా సంబరాలు జరిగాయి. ఐదో రోజు ఆదివారం నిమజ్జన కార్యక్రమం పెద్దఎత్తున పోలీసులు, కార్పొరేషన్ అధికారుల సూచనల మేరకు వినాయక నిమజ్జన కమిటీ ఆధ్వర్యంలో జరగనుంది. తిరుపతి నగరంలో చిన్నా, పెద్దా అన్నీ కలిపి 1200 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం.

హిందువుల సాంప్రదాయ పండుగల్లో తొట్టతొలిత వచ్చేది వినాయక చవితి. పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున చేరి, ఆయా కాలనీ వాసులందరూ కలిసి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జరుపుకునే పండుగ. ప్రతి ఇంటినుంచి తలో చేయి వేసి చందా రూపంలో నగదు అందజేయడంతో ఆయా వీధుల్లో యువత పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం ప్రతి ఏడాదీ జరిగే తంతే. వినాయక చవితి వస్తోందంటే నెల రోజుల ముందు నుంచే ఆయా కాలనీలకు చెందిన యువతగ్రూపులుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి చందా వసూలు చేస్తారు. తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో జిల్లాలోని ఇతర ప్రాంతాలతో పోల్చితే ఇక్కడ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. నగరంలోని ప్రతి ప్రధాన కూడల్లో, పెద్ద



వీధుల్లో భారీ విగ్రహాలు, చిన్న వీధుల్లో చిన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. నగరంలోని ప్రతి వీధిలో రెండు నుంచి మూడు విగ్రహాలను ఏర్పాటు చేసేల ప్రణాళికలు వేసుకుని, దానికి అయ్యే వ్యయాన్ని ఆయా ప్రాంతాల్లో నివాసం ఉండే వారి వద్దనుంచి వారి స్థాయికి తగ్గ రీతిలో వసూళ్లు చేసి వినాయక విగ్రహాలు ఏర్పాటు. చేశారు. ఈ ఏడాది తిరుపతి నగరంలో 1100 నుంచి 1200 వరకు భారీ, చిన్నసైజు విగ్రహాలను ఏర్పాటు చేశారు.ప్రతి ఇంటి నుంచి 500-2వేల వరకూ వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి విరాళాలను ఇచ్చినట్లు తెలుస్తోంది.

వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో (జిల్లా కలెక్టర్, ఎస్పి పర్యవేక్షణలో ఉండే కమిటి) అనుమతులు తప్పనిసరి. కానీ నగరంలో ఏర్పాటు చేసిన వాటిలో కేవలం 870 మండపాల వరకు అనుమతులు తీసుకున్నారు. 400 పైగా మండపాలు అనధికారికంగానే ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఉత్సవ మండపాల అనుమతిగా కామన్‌గా సింగిల్విండో విధానాన్ని ఏర్పాటు చేసి, ఆన్లైన్ ద్వారా అనుమతులు పొందేలా జిల్లా ఎస్పి పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈ విధానం ద్వారా చాలా మందికి అవగాహన తక్కువగా ఉండడంతో 30శాతంపైగా విగ్రహాలకు అనుమతులు తీసుకోకపోవడం ఒక కారణం. ఉత్సవ మండపం నిర్మాణం, చలువపందిళ్లు, విద్యుత్ దీపాల అలంకరణ, డూడెట్లు ఏర్పాటు, మైక్ సెట్, స్టేజీ ఇతరత్రా వాటికి ఒక్కోదానికి సుమారు లక్ష రూపాయల నుంచి 2 లక్షలు వ్యయం చేశారు. నగరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాల అలంకరణకు 12 కోట్ల మేరకు వ్యయం చేశారు. విగ్రహాల ఏర్పాటుకు మరో 8 కోట్లు వ్యయం అయినట్లు అధికారుల అంచనా. ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు కేవలం తిరుపతి నగరంలోనే 20 కోట్ల ఖర్చు చేశారు. వ్యక్తిగతంగా ప్రతి ఇంటిలో ఏర్పాటు చేసిన చిన్న విగ్రహాలు వ్యయం దీనికి అదనం. ఇందులో కొన్ని విగ్రహాలను మొదటి రోజు బుధవారమే నిమజ్జనం చేయగా ఎక్కువ శాతం విగ్రహాలను ఐదవ రోజు ఆదివారం నిమజ్జనం చేయనున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన విగ్రహాల్లో అధికభాగం సుమారు 80శాతంపైగా విగ్రహాలకు ఆదివారం నిమజ్జనం పూర్తి చేయనున్నారు. ఏది ఏమైన ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను నగరంలోని యువత సుమారు 20 కోట్ల పైగా ఖర్చు చేసి ఉత్సాహంగా, కేరింతలు కొడుతూ పండగ జరుపుకోవడం గమనార్హం.

తెలుగు భాషోద్యమ పితామహుడు 'గిడుగు'

ప్రజాశక్తి-గుడిపల్లి: తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని ద్రావిడ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ శాఖాధ్యక్షుడు డాక్టర్ వి పళని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య కిన్నెర శ్రీదేవి, ఆచార్య ఎస్ చిన్న రెడ్డయ్య, ఏకే వేణుగోపాల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని ఏపీ మోడల్ అండ్ జూనియర్ కాలేజ్ కమ్మనపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద చెల్లార గుంటలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, హెచ్‌వి రవికుమార్, ప్రిన్సిపాల్ అనిత, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు అన్నపూర్ణ శారద, తెలుగు అధ్యాపకులు కె భీమ మోహనరావు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు పీఈఎస్ పబ్లిక్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఈఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వైవి కృష్ణ బాబు, తెలుగు ఉపాధ్యాయులు కె రుద్రయ్య నాయుడు పాల్గొన్నారు.

తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు యస్ గిరిధరన్ అధ్యక్షతన జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు భాషోద్యమ సమితి గౌరవ అధ్యక్షులు గంగవరం శ్రీదేవి, ఆత్మీయ అతిథి ప్రముఖ రచయిత్రి కుప్పం రెడ్డెమ్మ, మెమోరియల్ ట్రస్టుల వ్యవస్థాపకులు డాక్టర్ కె రామలక్ష్మి ప్రసంగించారు. భాషా సమ్మేళనంలో ఆనంద నాయుడు, మిట్టా లక్ష్మి, పత్తిపాటి రమేష్ నాయుడు, పాడి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్ : బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం పాఠశాల వ్యవస్థాపకులు శైలజ, పాఠశాల డైరెక్టర్ ప్రియా తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

చిత్తూరు సుందరరాజపురంలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయం విద్యా సంస్థలు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బైలజా తేజేమూర్తి అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

పలమనేరు రూరల్(గంగవరం): తెలుగు భాషా రక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి తులసినాథం నాయుడు అన్నారు. కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో కవుల చిత్రపటాలతో ప్రదర్శన నిర్వహించారు. తెలుగు భాష, సాహిత్యం గొప్పతనాన్ని నేటి తరానికి తెలపాలన్నారు. నల్లగుట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాషా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు భాస్కరరామా రావు, పుష్ప ఉపాధ్యాయులు గురుమూర్తి, లోకేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు శ్రీ భారతి విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో కరస్పాండెంట్ షేక్ మహమ్మద్ ఆధ్వర్యంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పద్యాలు, గేయాలు ఆలపిస్తూ తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుకున్నారు.

గంగాధర నెల్లూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధర నెల్లూరు లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, తెలుగు ఉపాధ్యాయినులు ఝాన్సీ రాణి, గజలక్ష్మి, గణిత ఉపాధ్యాయులు దేవరాజులురెడ్డి పాల్గొన్నారు.

కార్వేటినగరం : డిఎం పురం పాఠశాల ఆవరణలో గిడుగు వేంకట రామమూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా ఉపాధ్యాయురాలు కలై వాణి, వ్యాయామ ఉపాద్యాయులు కిషోర్ కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, అమరావతి

డబ్ల్యూ.పి. నెం. 30886 ఆఫ్ 2024

దిగువ వారి మధ్యన : **కెనరాబ్యాంక్** (బ్యాంకింగ్ కంపెనీల క్రింద ఏర్పాటు చేయబడిన ఒక సంస్థ) (సముపార్జనలు మరియు అండర్‌టేకింగ్‌లు బదిలీ)చట్టం,1970, 112, జె.సి.రోడ్డు, బెంగళూరు, కర్ణాటక -560002లో ప్రధాన కార్యాలయం ఉంది(మరియు ఇతర ప్రదేశాలలో బ్రాంచ్ కార్యాలయాలు ఉన్నాయి.) **బ్రాంచ్ ఆఫీస్: తిరుపతి ప్రధాన శాఖ,**ఎం.ఎం.కాంప్లెక్స్, రైల్వేగేట్ దగ్గర, ఆర్.సి.రోడ్డు, తిరుపతి, చిత్తూరు (తిరుపతి) జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517501 దాని అధీకృత అధికారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ... **పిటీషనర్**

మరియు :

1) మెస్సర్స్ కిరణ్మయి, ఒక యాజమాన్య సంస్థ, దాని యజమాని పి.శ్రీనివాస శర్మ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నివాసం: డి.నెం.1-50/2ఎ, ఎస్.వి.పి.కాలనీ, తిరుచానూరు, తిరుపతి జిల్లా, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517503

2) శ్రీమతి పి.వి.నాగలక్ష్మి, భర్త పి.ఎస్.ఆర్.మోహన్‌రావు, నివాసం: డి.నెం.1-50/2ఎ, ఎస్.వి.పి.కాలనీ, తిరుచానూరు, తిరుపతి జిల్లా, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517503

దిగువ వారికి

1) మెస్సర్స్ కిరణ్మయి, ఒక యాజమాన్య సంస్థ, దాని యజమాని పి.శ్రీనివాస శర్మ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నివాసం: డి.నెం.1-50/2ఎ, ఎస్.వి.పి.కాలనీ, తిరుచానూరు, తిరుపతి జిల్లా, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517503

2) శ్రీమతి పి.వి.నాగలక్ష్మి, భర్త పి.ఎస్.ఆర్.మోహన్‌రావు, నివాసం: డి.నెం.1-50/2ఎ, ఎస్.వి.పి.కాలనీ, తిరుచానూరు, తిరుపతి జిల్లా, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517503

గౌరవనీయులైన డెట్ రికవరీ అప్పీలేట్ ట్రిబ్యునల్, కోల్‌కతా జారీ చేసిన 18.07.2023 నాటి తుది ఉత్తర్వు / తీర్పును సవాలు చేస్తూ, నా క్లయింట్ కెనరాబ్యాంక్, బ్రాంచ్ ఆఫీస్: తిరుపతి ప్రధాన శాఖ. దాని అధీకృత అధికారి ప్రాతినిధ్యం వహిస్తారు. అమరావతిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫైల్‌పై డబ్ల్యూ.పి. 30886 ఆఫ్ 2024 దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను 08.09.2025న పోస్ట్ చేస్తున్నారు. అయితే ఈ ప్రచురణ ద్వారా నోటీసు అందించడానికి అనుమతించారు.

కాబట్టి పైన పేర్కొన్న కేసును 08.09.2025న అమరావతి లోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందు లిస్ట్ చేస్తారని మరియు మీరు ఆ రోజు లేదా ఆ తర్వాత ఏ రోజున అయినా, ఈ కేసు లిస్ట్ చేయబడినప్పుడు, మీరు స్వయంగా గానీ లేదా మీచే తగిన విధంగా సూచించబడిన న్యాయవాది ద్వారా హాజరు కావాలని గమనించండి

తేది:29.08.2025

టి.బి.ఎల్.మూర్తి, అడ్వకేట్, 36-173/1, శ్రామిక నగర్, ఎన్‌టిటిపిఎస్ కొత్త గేటు ఎదురుగా, ఇబ్రహీంపట్నం, విజయవాడ- 521456, సెల్: 9811382476, పిటీషనర్ తరఫు న్యాయవాది

అంబులెన్స్ ఢీ
మహిళ మృతి

ప్రజాశక్తి-ఐరాల: రహదారిపై అంబులెన్స్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. తిరుపతి- బెంగళూరు ఆరు లైన్ల జాతీయ రహదారిలో కాణిపాకం సమీపంలో తిరువనంపల్లి హైవే పనులు చేస్తున్న కార్మికురాలు చిగర పల్లెకు చెందిన ప్రమీల (40)ను తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళుతున్న ప్రైవేటు అంబులెన్స్ వేగంగా వెళుతూ ఢీకొంది. దీంతో ఆమె మృతదేహం తునా తునకలై రోడ్డుపై పడింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద ఘటన తీరును పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాణిపాకం ఎస్ఐ నరసింహయాదవ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిట్ట గోడను ఢీకొన్న కారు
ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: కారు పిట్టగోడను ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని పాలేరు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. బంగారుపాలెం మండలం మొగిలి పంచాయతీ వినాయక పురానికి చెందిన వెంకటస్వామి చిత్తూరుకి తన సొంత పనిమీద వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గ మధ్యంలోని పాలేరును సమీపిస్తుండగా వారి కారు పిట్టగోడను ఢీకొంది. ఈ సంఘటనలో కారు బాగా దెబ్బతింది. ముగ్గురికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, NELLORE
O.S.NO. 63 /2023

Chittamuru Venkata Siva Subramanya Kumar - Plaintiff

Vs

Bussa Venkata Ramana Moorthy - Defendant

Notice to Defendant

Bussa Venkata Ramana Moorthy,
S/o **Govindarajulu Naidu,**
Bank Employee, Residing at Tirupathi Town, Tirupathi District.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-09-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.లక్ష్మయ్య, B.Sc., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) TIRUPATHI
E.A. No. 306 of 2024
O.E.P. No. 62 of 2009
O.S. No. 182 of 2008

Nara Ramadevi ...Petitioner/D.Hr

Vs.

Mahanthu Sankar @ Vadivelu Sankar ...Respondent/J.Dr.

To Respondent
Mahanthu Sankar @ Vadivelu Sankar, S/o M.Vadivelu, Residing at D.No.18-2-3/1, Korlagunta, Tirupathi District.

Whereas the petitioner has filed petition in the above matter. If you have got any objection you may appear before this court at 10:30 am., on 26-09-2025 either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

V.BHASKAR NAIDU
ADVOCATE TIRUPATHI

గూడూరు7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
A.S.No. 41/2023

1. కంపాలెం వీరాస్వామి
2. కంపాలెం కోటేశ్వరరావు ... **అప్పీలెంట్లు**

వర్సెస్

1. పయ్యాలకోటేశ్వర రావు మరియు ఇతరులు **...రెస్పాండెంట్లు**

నోటీసు

R2: పయ్యాల శివకుమార్ తండ్రి కోటేశ్వర రావు
R3: పయ్యాల శ్రీనివాసులు తండ్రి కోటేశ్వర రావు, డోర్ నెం. 14/391, పొంచారి నగర్, రేణిగుంట టౌన్, చిత్తూరు జిల్లా.

అప్పీలెంట్లు పై నెంబరు గల అప్పీలు మీ మీద దాఖలు చేసియున్నందున మీపై అప్పీలు మరియు పిటిషన్ నెం 446/2023 మీకు నోటీసుకు గాను తేది 06.10.2025 వాయిదా ఉన్నది. ఉదయం10.00 గం॥లకు మీరు పై తేదీన పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకోని యెడల మీపై పరోక్షమున అప్పీలు తీర్మాణించ బడునని తెలుపడమైనది.

వాయిదా తేది: 06.10.2025

ఇట్లు
అప్పీలెంట్లు యొక్క న్యాయవాది
పి.భాస్కరరావు, B.Sc, BL.,
అడ్వకేట్, గూడూరు.

గూడూరు7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
A.S.No. 6/2024

1. జానపాటి రామమోహన్
2. మిద్దెల దామోదరమ్ **...అప్పీలెంట్లు**

వర్సెస్

1. వల్లభనేని మల్లికార్జునరావు మరియు ఇతరులు **...రెస్పాండెంట్లు**

నోటీసు

R1: వల్లభనేని మల్లికార్జున రావు తండ్రి వెంకట రమణయ్య, వెంకటగిరి టౌన్ మరియు మండలం, తిరుపతి జిల్లా.

అప్పీలెంట్లు పై నెంబరు గల అప్పీలు మీ మీద దాఖలు చేసియుండగా, మీకు నోటీసు నిమిత్తం తేది 1.09.2025న వాయిదా వున్నది. ఉదయం 10:00 గం॥లకు మీరు పై తేదీన పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకోని యెడల మీ పరోక్షమున అప్పీలు తీర్మానించబడునని తెలుపడమైనది.

వాయిదా తేది: 01.09.2025

ఇట్లు
అప్పీలెంట్లు యొక్క న్యాయవాది
పి.భాస్కరరావు, B.Sc, BL.,
అడ్వకేట్, గూడూరు.

మహిళలు పారిశ్రామిక వేత్తలు కావాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నిరంతరం కృషి చేస్తున్నారని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ అన్నారు. శుక్రవారం సాయంకాలం శ్రీరంగ రాజపురం మండల కేంద్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలను పారిశ్రామిక వేత్తగా చేసేందుకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ , టిడిపి అధ్యక్షుడు గంధంనేని జయ శంకర్ నాయుడు, రాజ శేఖర్ నాయుడు, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి
ఎస్.వి.యూనివర్సిటీ క్యాంపస్
తిరుపతి - 517502 ఫోన్: 9321823026

అమ్మకానికి సంబంధించి రుణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002 లోని రూల్ 6(2) / 8(6))

విషయం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుకొనుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేసినారు. నిర్ధేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు నోటీసులో పేర్కొన బకాయిని చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్6/ 8తో చదివే చట్టంలోనిసెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తులను దిగువ తెలిపిన తేదీలలో లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తులను విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి. కావున మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసు ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్‌కు చెల్లించనట్లయితే ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

ఋణగ్రహీతలు/ సహ-పూచీదారులు/ హామీదారులు మరియు షెడ్యూలు ఆస్తి వివరములు

తిరుపతి శాఖ (43590) అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి, ఫోన్: 9137543590

రుణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు :రుణగ్రహీతలు:-1ఎ) శ్రీ విజయకుమార్ బత్తల, తండ్రి బి.వెంకటసుబ్బయ్య ఫ్లాట్ నెం.101,1వ అంతస్తు ట్విలైట్ టవర్స్, కోటకొమ్మల లేఔట్, తిరుపతి **1బి)శ్రీ బి.సుబ్బమ్మ,** భర్త బి.వెంకటసుబ్బయ్య, డి.నెం.10-270, దొడ్డాపురం వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా.

డిమాండ్ నోటీసు తేది: 01.07.2023 **స్వాధీనం తీసుకున్న తేది: 30.10.2023**

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామలెక్కదాఖలా, టౌను & గ్రామపంచాయతీ, శ్రీనివాస మంగాపురం రోడ్డు దగ్గర, స్వర్ణముఖి నగర్, సర్వేనెం.82/3 (భాగం) ప్లాటు నెం.184లో గల తుడా అప్రూవ్డ్ లేఔట్ నందు 454.66 చ.గలలో నిర్మించిన "అమ్మహోమ్స్" అపార్ట్‌మెంట్స్ నందు 1వ అంతస్తులో వున్న నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.3 యొక్క ప్లింత్ ఏరియా 1256చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 50.51 చ.గ.లతో సహా. పై ఆస్తి శ్రీ బి.విజయకుమార్ పేరున వున్నది. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.185, పడమర: ప్లాటు నెం.181,182 & 183, ఉత్తరం: ఇతరుల భూములు, దక్షిణం: 50అ. వెడల్పు గల రోడ్డు, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఫ్లాట్ నెం.2, దక్షిణం:ఓపెన్ టు స్కై

ఎస్.వి.మెడికల్ కాలేజ్ శాఖ(05201), 5-6-21,ఎస్.వి.మెడికల్ కాలేజ్, తిరుపతి - 517507, ఫోన్ : 0877-2247925

2)రుణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు :రుణగ్రహీతలు: 1(ఎ)శ్రీ కె.చంద్ర, తండ్రి లేట్ కె.శ్రీనివాసులు, **1(బి) శ్రీమతి కె.చంద్రకళ,** భర్త కె.చంద్ర, ఇరువురి నివాసం డి.నెం.6-8-1197ఎ, రవి కన్‌స్ట్రక్షన్స్ బిల్డింగ్ , మీసేవ ఎదురుగా, ఖాదీకాలనీ, తిరుపతి - 517501 **2) కో-ఆబ్లిగెంట్/ గ్యారంటారు: శ్రీ పి.భాస్కర్, చనిపోయిన కారణంగా వారి వారసులు** తండ్రి లేట్ పి.రోశయ్య, డి.నెం.125/ఎ, పి.కె.స్ట్రీట్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

డిమాండ్ నోటీసు తేది: 08.05.2025 **స్వాధీనం తీసుకున్న తేది: 01.08.2025**

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి మున్సిపాలిటీ, నెం.29 తిరుపతి గ్రామలెక్కదాఖలా వార్డునెం.6, ఎన్.జి.ఓ కాలనీ రెసిడెన్షియల్ ఏరియా, టి.ఎస్.నెం.14/4 లో ప్లాటు నెం.297 లోని డి.నెం.6-8-1197 గల నివాసయోగ్యమైన భూమి మరియు బిల్డింగ్‌యొక్క విస్తీర్ణం 1340 చ.అ. శ్రీ కె.చంద్ర పేరున వున్నది. హద్దులు: తూర్పు: కె.మహలక్ష్మమ్మ ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.298 లోని బి.ఆర్.శ్రీనివాసన్ యొక్క డి.నెం.6-8-1198

ప్రదేశం:తిరుపతి, తేది:29.08.2025 **సం॥ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టు:: గూడూరు.
O.S.No. 295/1999

ఉగ్గుముడి చంద్రారెడ్డి ... **వాది**

వర్సెస్

ఉగ్గుముడి జయరామిరెడ్డి మరియు ఇతరులు **...ప్రతివాదులు**

టు:R6: కొల్లు మానసాదేవి, భర్త సుధాకర్ రెడ్డి, డోర్ నెం. 202, ఎ-బ్లాక్, రామిలింగ కాలనీ, పొన్నికేండు, చెన్నై.

వాది పై దావాలో మీ తండ్రి గారికి వారసురాలిగా చేర్చుమని కోరుచూ మీ పైన పిటిషను నెం. 216/2024 మరియు పిటిషన్ నెం. 417/24 మరియు పిటిషన్ నెం. 418/2024 దాఖలు చేసి యున్నందున మీకు నోటీసుకుకాను తేది 15.09.2025న వాయిదా వున్నందున మీరు ఉదయం 10 గం॥లకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకొనవలెను. అట్లు లేని యెడల మీపై పరోక్షమున పిటిషన్ను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 15.09.2025

ఇట్లు
పి.భాస్కరరావు, B.Sc, BL.,
అడ్వకేట్, గూడూరు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం నారాయణ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చేసిన కృషిని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు మునిరెడ్డి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్, ఏవో నరేష్, ఏడి ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంగవరం: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా గంగవరం మండలం నేషనల్ పబ్లిక్ స్కూలులో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసి నాదం నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రమోద్ కుమార్, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ చంద్రమోహన్, పాఠశాల ఛైర్మన్ సుకుమారన్, కరస్పాండెంట్ ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
కె.భాగ్యలక్ష్మి, కరెస్పాండెంట్
RK ఇంగ్లీష్ మీడియం స్కూల్
రాణిపేట, వెంకటగిరి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ,
వెంకటగిరి, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి దినపత్రిక కు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం - సిబ్బంది
వెంకటగిరి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
పి.అనసూయ
ఎ.డి.ఎ, వెంకటగిరి
పి. సుజాత
మండల వ్యవసాయాధికారి
వెంకటగిరి
పి.శిరీష
మండల వ్యవసాయాధికారి
డక్కిలి
టి.విజయలక్ష్మి
మండల వ్యవసాయాధికారి
బాలాయపల్లి
వెంకటగిరి సబ్ డివిజన్ - వ్యవసాయ శాఖ

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
టౌన్ ప్లానింగ్ అధికారి (TPO)
వెంకటగిరి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వెంకటగిరి మున్సిపాలిటి కార్యాలయం
మరియు సిబ్బంది, వెంకటగిరి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ట్రెజరీ కార్యాలయమా.. ఎక్కడ నీ చిరునామా..?

ట్రెజరీ ఆఫీసు సూచిక ఏర్పాటు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయమా.. ఎక్కడ నీ చిరునామా..? అనే వార్త ప్రజాశక్తిలో ప్రచురితమవగా సంబంధిత ట్రెజరీ అధికారులు స్పందించారు. ట్రెజరీ కార్యాలయం వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అంతేకాక, నూతన భవన నిర్మాణానికి, జిల్లా అధికారులు విచ్చేసి స్థలాన్ని పరిశీలించి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే త్వరలోనే భవనం నిర్మించి విశ్రాంతి ఉద్యోగులకు సౌకర్యం కల్పిస్తామని ఉప ఖజానా అధికారి తెలిపారు.

ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖేల్ రత్న, పద్మ భూషణ్ అవార్డు గ్రహీత మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, తిరుపతి సెట్విన్, తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 100 సంవత్సరాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఒలంపిక్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, సెట్విన్ సీఈవో మోహన్ కుమార్, తిరుపతి జిల్లాస్పోర్ట్స్ అథారిటీ ఎన్ శశిధర్ఘుఱ హాజరై ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ ఒలంపిక్ క్రీడల్లో మూడు పర్యాయాలు స్వర్ణ పథకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అందుకు భారత ప్రభుత్వం పుట్టినరోజుని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు సెట్విన్ సీఈఓ మోహన్ కుమార్, తిరుపతి డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ టి.శశిధర్ మొమెంటులో అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సాయికుమార్, విజయ్ కుమార్, శివప్రసాద్, ఎన్ఐఎస్ శిక్షకులు గోపి, పి. వినోద్, హిందూజా, బి సాయి సుమతి, ఆది, హరి, ప్రేమ్ నాథ్ , టైక్వాండో అసోసియేషన్ గోపి నాయుడు, పుట్ బాల్ అసోసియేషన్ నుండి రెడ్డప్ప, బాక్సింగ్ అసోసియేషన్ నుండి కైలాష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: క్రీడలతో మానసిక ఉల్లాసం, వికాసం కలుగుతుందని నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య తెలిపారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్లో శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు ఎంతో కీలకమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆటలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని వివరించారు. ఏజీఎం శ్రీనివాసులు, ఆర్ఐ కిరణ్, ఉపాధ్యాయులు శివ పార్వతి, లత, సురేష్, కేదార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నానిని కలిసిన అమెరికా మంత్రి

ప్రజాశక్తి - రామచంద్రపురం (తిరుపతిరూరల్): చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే నానిని చంద్రగిరికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు లంకెళ్ళ లలిత కుమారుడు, ఎన్ఆర్ఐ, అమెరికా విన్స్ కాన్ స్టేట్ మంత్రి లంకెళ్ళ బద్రీనాథ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. లంకెళ్ళ బద్రీనాథ్‌ను ఎమ్మెల్యే పులివర్తి నాని సత్కరించి అభినందనలు తెలిపారు. చంద్రగిరిలో పుట్టి, ఇక్కడ చదివి అమెరికాలో విన్స్ కాన్ రాష్ట్రంలో ఎన్నికల్లో విజయం సాధించి నాలుగు శాఖలకు మంత్రి కావటం తమకెంతో గర్వంగా ఉందని నాని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులను బద్రీనాథ్‌కు తెలిపారు. చంద్రగిరిని అభివృద్ధి పథంలో నడిపేందుకు అండగా ఉంటామని మంత్రి బద్రీనాథ్ నానికి హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు నెల్లటూరు విద్యార్థి

వెంకట కార్తీక్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు నెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో పదోవ తరగతి చదువుతున్న వెంకట కార్తీక్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ నెల 29 నుండి 31 తేదీ వరకు ప్రకాశం జిల్లాలో చెవురు గ్రామంలో జరుగుతున్న బాల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొంటాడు. ఈ సందర్భంగా హెచ్.ఎం పార్వతమ్మ కార్తీక్‌ను అభినందించారు.



పేద కుటుంబానికి ఆసరాగా బలిజ సంఘం

ప్రజాశక్తి - నాయుడుపేట: బలిజ చేయూత ఫౌండేషన్ ఓ పేద కుటుంబానికి చేయూతనిచ్చింది. నాయుడుపేట, అమరా గార్డెన్‌లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన ఇందుకూరు హంసమ్మ అనే మహిళ శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బలిజ చేయూత ఫౌండేషన్ సభ్యులు ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, బలిజ చేయూత ఫౌండేషన్ ప్రెసిడెంట్ పగడాల శివప్రసాద్, సంఘం సహాయ కార్యదర్శి హంస పృథ్వి చంద్‌ల ఆధ్వర్యంలో 11 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె అంతిమ సంస్కారాలకి మా సంఘం తరపున ఈ సాయం చేశామన్నారు.

ఈ రేషన్ డీలర్ మాకొద్దు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో రేషన్ షాపు సమస్యపై చిన్నయగుంట గ్రామస్తులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ రేషన్ షాపు నంబర్ 11ను తహనగర్ గ్రామస్తుడు మునిశేఖరకు ప్రభుత్వం కేటాయించిందని, ఆయన నిధులు దుర్వినియోగం చేసినందున, సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేయనందున, ఆ షాపు అదే తహనగర్ గ్రామస్తురాలు మునిరాజమ్మకు రేషన్ షాపును బదిలీ చేయడం జరిగిందన్నారు. ఆకీన ఆమె కూడా సక్రమంగా రేషన్ షాపును నడపకపోవడంతో మరలా మునిశేఖరకు షాపును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంత జరిగినా మునిశేఖర్ ప్రవర్తన మారకపోవడంతో అతన్ని తొలగించాలని తహశీల్దారుకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

తాగు నీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - ఏర్పేడు: గత రెండు రోజులు క్రితం నుండి యండి పుత్తూరు, మిట్ట ఇండ్లులో బోరుమోటర్ మరమ్మత్తులకు గురికావడంతో సర్పంచ్ మోహన్ ప్రియ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యోగేష్ బోరు మోటర్‌కు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు.

కార్యకర్తలే మా ఊపిరి.. రావిళ్ళ

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు): కార్యకర్తలే మా ఊపిరి అని తొట్టంబేడు మం డలం టీడీపీ మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు పేర్కొన్నారు. మండలంలోని బోనుపల్లి పంచాయతీ హరిజన వాడలో నివాసం ఉంటున్న రమేష్ చిన్న వయసు నుంచి టీడీపీ కార్యకర్తగా ఎన్నో సేవలు అందించారు. అటువంటి వ్యక్తి ఆకస్మిక మరణం పొందడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం రమేష్ అంత్యక్రియల్లో పాల్గొన్న మునిరాజు నాయుడు మాట్లాడుతూ ఒక మంచి కార్యకర్తను పార్టీ కోల్పోయిందన్నారు. రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావులూరు రామానాయుడు, రాజేంద్ర, సునీల్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.82 కోట్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ముక్కంటికి సమర్పించిన హుండీ ఆదాయం కోటీ 82 లక్షలా 17 వేలా 85 రూపాయలు వచ్చింది. ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కించారు. బంగారం 0.58 గ్రాములు, వెండి 510.600 కిలోలు, 265 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఇలా ఉండగా, దేవస్థాన నిత్యాన్నదానానికి తిరుపతికి చెందిన సుబ్రహ్మణ్యం దంపతులు శుక్రవారం రూ.50 వేలు అందజేశారు. చెక్కు ఏఈవో మోహన్‌కు అందజేసి అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు.

గూడూరులో 'ఓటు దొంగ దిగిపో'

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఓటు దొంగ దిగిపో అనే కార్యక్రమం శుక్రవారం గూడూరులో పంటా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఒక రాజ్యాంగ వ్యవస్థ. అటువంటి వ్యవస్థను కేంద్రం ప్రభుత్వంలో వున్న బీజేపీ పెద్దలు తమ చేతిలో కీలు బొమ్మగా మార్చుకున్నారన్నారు. ఓటరుకు ఆధార్ అనుసంధానం చేయాలని, అప్పుడు ఒకే వ్యక్తి వివిధ ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండేందుకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో దాదాపు 70 లక్షలు ఓట్లు సాయంత్రం 5 గంటల తర్వాత ఏ విధంగా పోలింగ్ జరిగిందో తెలుపాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణయ్య, గూడూరు నియోజకవర్గం చైర్మన్ బిసి విభాగం నాయకులు గుంటమడుగు సుబ్బురామరాజు, మాజీ రాష్ట్ర బిసి విభాగం నాయకులు చిరంజీవి, మైనారిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిముల్లా, రాష్ట్ర బిసి నాయకులు రావూరి బ్రహ్మయ్య, చిలుకూరి వేమయ్య, మస్తాన్ బాబు, సుధ, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దే ఇవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు డిఆర్డిఎ పిడి శోభన్ బాబు తెలిపారు. సెప్టెంబర్ మాసానికి సంబంధించి తిరుపతి జిల్లాలో 2,63,350 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కోసం రూ.112.36 కోట్ల రూపాయలను శనివారమే బ్యాంకుల నుండి డ్రా చేసుకొని భద్రపరచాలన్నారు. సోమవారం ఉదయం నుండి పింఛన్ల పంపిణీ జరగాలన్నారు. హెల్త్, వికలాంగుల పెన్షన్ సంబందించి నోటీసు అందుకున్న వారందరూ ఎం.పి.డి.ఓ లేదా మునిసిపల్ కమీషనర్ లకు ఆగస్టు 30 లోపు అప్పీలు చేసుకోవాలని, అలా అప్పీలు చేసుకున్నవారందరికి గత నెలలో ఇచ్చిన పెన్షన్ మొత్తం ఈ నెలలో కూడా ఇస్తారని, ఎవ్వరూ ఆందోళన చెందొద్దని సూచించారు. ఏదైనా కారణం చేత పింఛన్లు అందుకోని లబ్ధిదారులు రెండవ తేదీ మధ్యాహ్నం ఆయా గ్రామ వార్డు సచివాలయాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు పింఛను మొత్తాన్ని పొందవచ్చన్నారు. ఏదైనా పొరపాటు జరిగితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

పజాశక్తి-తిరుపతి(మంగళం) మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడానికి తిరుపతి ఫిలిం సొసైటీ కృషి చేస్తుందని, అందులో భాగంగా శనివారం, ఆదివారం తిరుపతి ఫిలిం సొసైటీ, టిటిడి వారి సహకారంతో మహతి కళాక్షేత్రం వేదికగా 356వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సినిమా రంగంలో మన సంస్కతి, సాంప్రదాయాలకు పెద్దపీత వేసిన బాపు, విశ్వనాథ్ లను స్మరించుకుంటూ 'శతిలయలు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిలిం సొసైటీ అధ్యక్షులు బాబు, కార్యదర్శి శేషగిరిరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బిగ్ బాస్ కంటెస్టెంట్లు, బాపు, విశ్వనాథ్ సినిమాల పాటలను పాడేందుకు గాయకులు హైదరాబాదు నుండి వస్తున్నారన్నారు. ఆనాటి సంగీతాన్ని నేటి యువతకు పరిచయం చేయడమే సొసైటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు బుజ్జి బాబు నాయుడు, శాంతా వాణి, శంకర్, అనసూయ, కష్ణమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని గ్రామాలు అభివద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దశల వారీగా నిధులు విడుదల చేయడం జరుగుతోందని, పెండింగ్ లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1121 కోట్ల రూపాయలు విడుదల చేయాలని పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ యలమంచిలి బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివద్ధి కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను దారి మళ్లించిందని, దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచులతో కలిసి నిరసనలు, ధర్నాలు చేశామన్నారు. రూ.12918 కోట్ల కేంద్రం నిధులు, రూ.36 వేల కోట్ల రూపాయల నరేగా నిధులు గ్రామ పంచాయతీలకు చేరక పోవడంతో గ్రామాభివద్ధి కుంటుపడిందన్నారు. పెండింగ్ లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులు సెప్టెంబర్ నెలలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం చెప్పిందని, ఇదే విడుదల అయితే గ్రామ పంచాయతీలు మరింతగా అభివద్ధి చెందుతాయన్నారు. అలానే పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పథకం నిధులు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీల గౌరవవేతనాలు ఇవ్వాలన్నారు. గ్రామాభివద్ధిలో సర్పంచులే కీలకంగా ఉండాలని, నేడు ఎమ్మెల్యేల సిఫార్సులతో అభివద్ధి కార్యక్రమాలు ముడిపడేలా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య, వేణుగోపాల్, మురళి, అనిల్ పాల్గొన్నారు.

ఐఐటీలో 'ఎనర్జీ స్టోరేజ్'పై సుదీర్ఘ చర్చ

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు సమీపంలో ఉన్న ఐఐటిలో అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలో (ఇండస్ట్రీ–స్పాన్సర్డ్) ఎం.టెక్.ను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో నూతనంగా చేరిన ఎంటెక్ విద్యార్థులతో రెండు రోజుల ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ ను ఐఐటి సంస్థ శుక్రవారం ప్రారంభించింది. ఐఐటి డైరెక్టర్, ప్రొఫెసర్ కె. ఎన్ సత్యనారాయణ ఇన్ కమింగ్ బ్యాచ్‌కు సంస్థ యొక్క లక్ష్యం, విలువలు, విజయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల నుండి 13 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వీరిలో అమర్ రాజా, జెఎస్డబ్ల్యూ వంటి పరిశ్రమలు స్పాన్సర్ చేసిన 12 మంది ఉద్యోగులు, సౌదీ అరేబియాలోని ఎన్ఈ ఓమ్ గ్రీన్ హైడ్రోజన్ కంపెనీ నుండి ఓ ఉద్యోగి పాల్గొన్నారు. ఎనర్జీ స్టోరేజ్‌పై సుదీర్ఘ చర్చ నడిచింది. ఈ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో సిడిఓ, డీన్, ప్రొఫెసర్ అరుణ్ కుమార్ తంగిరాల, డాక్టర్ సౌరవ్ చక్రవర్తి పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందుల్లేకుండా చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : అలిపిరి, రుయా పరిసర ప్రాంతాల్లో వాహన చోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుండి అలిపిరి, జూ పార్కు మార్గంలో పుట్ పాత్, రోడ్ల పైన ఉన్న తోపుడు బండ్లు, పసుపు – కుంకుమ వ్యాపారాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద తోపుడు బండ్లు, టిఫిన్ షాపులు, పసుపు – కుంకుమ అమ్మేవారు పుట్ పాత్ లు, రోడ్లు.పై వ్యాపారాలు చేయడం నడిచే వెళ్ళే వారు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించాలని అన్నారు. వ్యాపారస్థులకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని అన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : నూతన జిల్లాల ఏర్పాటులో గూడూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని, గూడూరు బ్రిటిష్ కాలం నుండే డివిజన్ కేంద్రంగా ఉందని, జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్ని వనరులు ఉన్నాయని గూడూరు ఉపాధ్యాయ ఐక్యవేదిక సభ్యులు రవి వెల్లడించారు .గూడూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్లకార్డులతో ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ దాస్ ,రవిచంద్ర పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో మోసం

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): పొలం దున్నుతుండగా బంగారు దొరికిందని, తక్కువ ధరకు ఇచ్చేస్తామని నమ్మబలికి నకిలీ బంగారు ఇచ్చి రూ.10 లక్షల తీసుకుని మోసం చేసిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు, నెల్లూరు జిల్లా, నెల్లూరు పట్టణం రామ్మూర్తి నగర్, మూడవ లైన్‌లో కాపురం ఉండు సుబ్బా రెడ్డికి 20 రోజుల క్రితం ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, మా పొలంలో జెసిబితో దున్నుతుండగా బంగారం దొరికిందని, దానిని తక్కువ ధరకు అమ్మదలుచుకున్నామని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మి సుబ్బారెడ్డి రాయచోటికి గుర్తు తెలియని వ్యక్తిని కలవగా, ఆ మోసగాడు రెండు 500 మిల్లి గ్రాముల బంగారు గుండ్లు ఇచ్చాడు. వాటిని సుబ్బారెడ్డి కమలాపురానికి తీసుకెళ్లి బంగారు నగల వ్యాపారిని పరిశీలించమనగా, ఆ గుండ్లు బంగారువేనని వ్యాపారి తెలిపాడు. కానీ వాటిని సుబ్బారెడ్డి మోసగాడికి తిరిగి ఇచ్చేసి వెళ్లిపోయాడు. అప్పటినుండి ఆ మోసగాడు రోజూ ఫోన్ చేసి ఒక కిలో బంగారం ఇస్తానని, పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరేవాడు. తక్కువ ధరకు బంగారు వస్తుందని ఆశపడి, ఆ మోసగాడి మాటలు నమ్మి, సమ్మతి తెలుపగా.. అతడు చంద్రగిరికి వస్తే డబ్బులు తీసుకుని బంగారు స్వాధీనం చేస్తానని తెలిపారు. అనంతరం సుబ్బారెడ్డి తన బావ మరుదులు రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలను వెంట బెట్టుకుని, చంద్రగిరి బైపాస్ రహదారి, వైయస్సార్ కళ్యాణ మండపం సమీపంలోకి వెళ్లగా, అప్పటికే అక్కడ ఎదురు చూస్తున్న నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు పది లక్షల రూపాయలు తీసుకుని, నల్లటి కవరు ఇచ్చి ఇందులో కిలో బంగారం ఉంది తీసుకెళ్లండని చెప్పారు. మేము ఆ బంగారును తీసుకెళ్లి కమలాపురంలో చెక్ చేసుకోగా అది నకిలీదని తేలింది. అప్పటి నుండి మోసగాడికి ఫోన్ చేస్తున్నా స్పందించడంలేదని, ఎక్కడా ఆచూకీ దొరక పోవడంతో బాధితుడు శుక్రవారం చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంటపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం, చిన్నరావూవ్పురం పంచాయతికి చెందిన రైతులకు ఏనుగుల దాడులు తప్పటం లేదు. ఇప్పటికే ఒక యువ రైతు ఏనుగుల దాడిలో మృతి చెందగా, పలువురు రైతులకు చెందిన పంటలను ఏనుగులు ధ్వంశం చేసాయి. ఏరోజు ఏవైపు ఏనుగులు పంటలపైకి దాడి చేస్తాయ్యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వేకువజామున చిన్న రామాపురం గ్రామానికి చెందిన బొమ్మల భారతి, బొమ్మల మునిరత్నంకు చెందిన వ్యవసాయ భూమి లో ఏనుగుల భీభత్సం సృష్టించాయి. కొబ్బరి చెట్లు, అరటి చెట్లు, పశువులు గడ్డి ధ్వసం చేయడమే కాక, ఇతరుల పొలాలకు కూడా నష్టం చేసాయి. పొలాల కంచెలను కూడా తొక్కుకుంటూ చెరువు వైపు వెళ్ళి, అడవి మార్గం పట్టాయి. అటవీ శాఖ అధికారులు రాత్రులలో పొలాల వద్దకు వెళ్ళకండని చెబుతున్నారు. ఏనుగుల కట్టడికి చర్యలు చేపట్టాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజవర్గంలోని లబ్దిదారులకు సీఎం సహాయనిది చెక్కులను నేరుగా ఇంటి వద్దకే వెళ్లి అందజేసినట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బృందమ్మ తెలిపారు. శుక్రవారం 147 మంది పేదలకు రూ. 1.78 కోట్ల మొత్తాన్ని చెక్కుల రూపంలో అందించారు. పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని బృందమ్మ అన్నారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : ఆమందూరు పంచాయతీలో మాజీ సర్పంచ్ మొద్దు మురగయ్య సతీమణికి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా శుక్రవారం సీఎం సహాయ నిధి రూ. 63,223 చెక్కు అందజేశారు.

లాటరీ టెకెట్ల విక్రేత అరెస్టు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కేరళ రాష్ట్ర లాటరీ టిక్కెట్లు నగరంలో విక్రయిస్తున్న వ్యక్తిని శుక్రవారం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో లాటరీ టికెట్లు విక్రయిస్తున్నారన్న సమాచారంతో సోదాలు నిర్వహించారు. జానీ బాషా అనే వ్యక్తి దగ్గర కేరళ రాష్ట్ర లాటరీ టికెట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ. 12,050 స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

చిత్తూరు నగర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం : మేయర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

రాజకీయాలను పక్కన పెట్టి అందరూ కలిసి వస్తే చిత్తూరు అభివృద్ధి మరింత వేగవంతం చేయవచ్చని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నగర మేయర్ ఎస్.అముద అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పలు అజెండా, టేబుల్ అజెండా అంశాలపై సభ్యులు చర్చించి ఆమోదించారు. మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు సభ్యులంతా కలిసికట్టుగా మద్దతు తెలపాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు తమ మద్దతు ఉంటుందని, రాజకీయాలకు అతీతంగా అభినందిస్తున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో మిగిలిన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. సభ్యులు పలు అంశాలపై మాట్లాడారు. స్థానికంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ ముందుకు తెచ్చారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ సమాధానాలు ఇచ్చారు. వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో రాజకీయాలకు వచ్చానని అదే చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఆటంకాలు, విమర్శలు వచ్చినా రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు మేరుగ్గా ఉంటేనే నగరాలు అభివృద్ధి చెందుతాయని ఈ దిశగా చిత్తూరు నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి, ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులు పెట్టుబడి పెట్టేలా నగరాన్ని తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం జనాభాకు తగినట్లు పబ్లిక్ హెల్త్ కార్మికులను అదనంగా నిర్మించుకోవడానికి, 15వ ఆర్థిక సంఘం నిధులతో సాంబయ్యకండిగ వై జంక్షన్ నుండి కట్టమంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి, నగరపాలక సంస్థలో పోస్టుల క్రమబద్ధీకరణ, కట్టమంచి చెరువు కట్ట అభివృద్ధి, మునిస్వామి నాయుడు పార్కులో మద్రాస్ ప్రెసిడెన్సీ మాజీ ముఖ్యమంత్రి బొల్లినేని మునస్వామి నాయుడు విగ్రహం ఏర్పాటు, ఆప్కాస్ ఉద్యోగులకు వేతనాల పెంపు, గడువు తరువాత దరఖాస్తు చేసే జననం మరణం ధ్రువీకరణ పత్రాల రుసుముల సవరణ, మరికొన్ని అంశాలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించారు. సమావేశంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ అముద

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆర్థిక సాయం అందించారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిత్తూరు నగరంలోని 5వ వార్డు చంగల్రాయమిట్టకు చెందిన కె.రత్నంకు శుక్రవారం రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలని, తగిన వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : చిత్తూరు నియోజకవర్గ పరిధిలో 25 మంది లబ్ధిదారులకు రికార్డు స్థాయిలో రూ.37.28 లక్షలు సిఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. శుక్రవారం వారం సాయంత్రం చిత్తూరు బీవీ రెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. చిత్తూరు అర్బన్ 12 మంది, రూరల్ 8 మంది, గుడిపాల మండలానికి చెందిన 5 మందికి చెక్కులను అందించారు. నాయకులు వెంకటేష్ యాదవ్, శంకర్, మోహన్ రాజ్, మంజూష్, శివ, శ్యామ్, మేసక్, ప్రతిభ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

చెత్తాచెదారం తొలగింపు

ప్రజాశక్తి -విజయపురం: మండలంలో పడకేసిన పారిశుధ్యం అనే శీర్షికన ప్రజాశక్తిలో వచ్చిన వార్తకు పన్నూరు సర్పంచ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి స్పందించారు. శుక్రవారం పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచారు. అలాగే రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు.

చెల్లింపుల్లో జాప్యం నివారించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జెడ్‌పిపిఎఫ్ రుణాలు తుది మొత్తాల చెల్లింపులలో నెలకొన్న జాప్యాన్ని నివారించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) చిత్తూరు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్‌టియు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, మోహన్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, ప్రతినిధి బృందం, శుక్రవారం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణని కలిసి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ జీతాల నుంచి నెలనెలా పొదుపు చేసుకున్న మొత్తాల నుంచి అవసరానికి రుణాలు పొందాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పదవీ విరమణ చెందిన వారికి గౌరవప్రదంగా తుది మొత్తాలు చెల్లించాల్సి ఉండగా నెలల తరబడి వారు తిరగాల్సి రావడం ఆవేదన కలిగిస్తోందన్నారు. డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ మాట్లాడుతూ తుది మొత్తాల చెల్లింపులకు సంబంధించి ఆడిట్ విభాగంలో ఎదురవుతున్న అభ్యంతరాలను పరిశీలించామని తెలిపారు. వీలైనంత వేగంగా రుణాలు తుది మొత్తాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీఎఫ్ మిస్సింగ్ క్రెడిట్స్ సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. దేవరాజులు రెడ్డి, చంద్రన్, శేఖర్, వాసు, బాలచంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గుణశేఖర్ పాల్గొన్నారు.

క్షీరసముద్రం రాజన్‌కు వైసిపి రాష్ట్ర పదవి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలోని చీరసముద్రం గ్రామానికి చెందిన వైసిపి వీరాభిమాని ఆంజనేయులు కుమారుడు వైసిపి నాయకుడు రాజన్‌కు రాష్ట్ర వైసిపి మేధావుల విభాగం కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్ మాట్లాడుతూ తాను పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పదవి ఇచ్చారని ఈ పదవి కోసం సహకరించిన నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ఐవి రోగులపై వివక్ష తగదు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: హెచ్ఐవి రోగులను ఎవరూ వివక్షత చూపకూడదని డాక్టర్లు గురు ప్రకాష్, ప్రవీణ్ పిలుపు నిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నియంత్రణ సంస్థ, కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ అవి, క్షయ వ్యాధిపై విషయాలపై అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కోర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సద్దాం, సి హెచ్ ఓ కృష్ణ య్య, సూపర్వైజర్ భగవతి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పాపిరెడ్డి, ఓ ఆర్ డబ్ల్యు లు రేవతి, దుర్గ, సరిత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేద్దాం..!

టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి

ప్రజాశక్తి - రామకుప్పం: కుప్పం నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వారి సతీమణి నారా భువనేశ్వరి పర్యటనను జయప్రదం చేసేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో కృషి చేయాలని మండల టిడిపి కన్వీనర్ ఆనంద రెడ్డి కోరారు. వెలుగు సమాఖ్య కార్యాలయం వద్ద శుక్రవారం కూటమి, టిడిపి, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రెండురోజుల పర్యటనలో భాగంగా శనివారం ఉదయం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీ నీవా కృష్ణా జలాలకు జరిగే 'జల హారతి ' కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర నేతలు మునస్వామి, పట్రా నారాయణ, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, సులోచన గుర్రప్ప ఉన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాశక్తి- పలమనేరు: స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎన్.అమరనాథ్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం పలమనేరు మున్సిపల్ పరిధిలోని భజంత్రి వీధిలో గల 5వ నెంబర్ చౌక దుకాణంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కార్డుదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేర్చుతూ ఆదాయ మార్గాలపై దృష్టి సారించి అభివృద్ధిని చేపడుతోందని వివరించారు.

నేడు, రేపు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ : తహశీల్దార్

సోమల: మండలంలోని చౌక దుకాణ డీలర్లు మ్యాపింగ్ చేసిన సచివాలయ సిబ్బంది ఈనెల 30, 31వ తేదీ లోపు కార్డుదారులకు పంపిణీ చేయాలని తహశీల్దార్ మధుసూదన్ కోరారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని చౌక దుకాణ డీలర్లు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులను బయోమెట్రిక్ ద్వారా యాప్ ద్వారా ఈ పాస్ మిషన్ ద్వారా పంపిణీ చేయాలని కుటుంబంలోని కార్డులో ఉన్న వారికి ఎవరికైనా అందజేయవచ్చునని పండుగ వాతావరణంలో ప్రజాప్రతినిధులతో కలసి శనివారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీకి శ్రీకారం చుట్టాలని కోరారు. కార్డుదారులు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకున్న తర్వాత నివాస ధ్రువీకరణ చేయించుకోవాలని తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ పై అవగాహన

గంగాధర నెల్లూరు: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో నేటి నుండి రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఈ స్మార్ట్ కార్డుల వినియోగం తదితర అంశాలపై కార్డుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలో 19500 కార్డులు వచ్చాయని వీటిని నేటి నుండి గ్రామ సచివాలయ అధికారులతో ఒకటో తేదీ నుండి రేషన్ షాప్‌లో వద్ద పంపిణీ చేస్తామని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ మహేష్ కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని చెత్త నుంచి సంపద కేంద్రాలు ఇంటి చెత్త సేకరణ చేసే క్లాప్ మిత్రాలతో ఎంపీడీవో లోకేష్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రోగ్రెసివ్ సఫారీ కర్మచారి సంఘం తరపున ఆ సంఘ సభ్యులు చంద్రకళ హాజరయ్యారు. ఈ సమావేశంలో క్లాప్ మిత్రాల విధులు, భాద్యతలు గురించి వివరించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రస్తుతం అందరి క్లాప్ మిత్రాలకు జీతాలు సక్రమంగా చెల్లిస్తున్నామని వారికి అదనంగా సౌకర్యాలు కల్పించుటకు చర్యలు చేపడతామని తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీవో శివయ్య, మండలంలోని క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

అభివృద్ధి చెందాలంటే విద్య ముఖ్యం : ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య ముఖ్యమని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళి మోహన్ అన్నారు. శుక్రవారం ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లోక్ సేవ కన్స్ట్రక్షన్ సెంటర్లో ఎస్సీ ఎస్టీ సంక్షేమ జాతీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి చట్టాలు సరిపోవని, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం విద్యా, ఉపాధి, నైపుణ్యం వైపు దృష్టి పెట్టాలన్నారు. ఈ సదస్సు దేశంలోని ఎస్సీ ఎస్టీలకు అభివృద్ధికి పనిచేసే విధంగా చూడాలని రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లోక్‌సభ స్పీకర్ డాక్టర్ ఓమ్ బిర్లా, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జి, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రాధాన్, జువాల్ ఓరం, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ నారాయణ సింగ్, ఎస్సీ/ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఫగన్ సింగ్ కులస్తే, ఒడిశా అసెంబ్లీ స్పీకర్ సురమా పెఢీ, ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి పాల్గొన్నారు.

సిఐటియు 8వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న వాడ గంగరాజు

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా సిఐటియు 8వ జిల్లా మహాసభలు సెప్టెంబర్ 28, 29 తేదీల్లో చిత్తూరులో జరుగుతున్నాయని, జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పలమనేరులోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో కార్మిక ఉద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ కార్మికుల పక్షాన నిలుస్తున్న సిఐటియు 8వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభలలో మూడు సంవత్సరాల్లో జరిగిన పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్తు పోరాటాలకు పదునబెట్టి, రకరకాల కార్మికులు ఉద్యోగుల సమస్యలపై తీర్మానాలు చేస్తామని తెలిపారు. ఈ మహాసభలు మండల స్థాయి నుంచి ఆల్ ఇండియా స్థాయి వరకు జరుగుతున్నాయని మహాసభల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. భారీగా ఖర్చులు అయ్యే మహాసభలకు దాతలు విరివిగా విరాళాలు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల ఆవలంభిస్తున్నారని వాటిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సిఐటియు సంఘాన్ని బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు నాయకులు లక్ష్మయ్య, సుధాకర్, గణేష్, ధనలక్ష్మి గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

అక్షయ నేటి యువతకు ఆదర్శం

క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరుకు చెందిన రగ్బీ క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శమని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. బీహార్ వేదికగా ఈ నెల 9,10 తేదీలలో జరిగిన ఏషియా రగ్బీ ఎమిరేట్స్ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన నర్రా అక్షయ భారత జట్టు తరపున ఆడి కాంస్య పతకం సాధించిన అనంతరం శుక్రవారం పలమనేరుకు విచ్చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారిణిని సన్మానించి అభినందించారు. క్రీడల పట్ల ఆమెకు ఉన్న ఆసక్తి ఛాంపియన్ షిప్ స్థాయికి తీసుకెళ్లిందని పట్టుదల, కఠోర శిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి అక్షయ నిదర్శనమన్నారు. నేటి యువతకు ఇలాంటి వారే ఆదర్శమని భవిష్యత్తులో మరింత అత్యుత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. రమేష్, మోహన్, శ్రీధర్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ఉదయశ్రీకి డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: భారత ప్రభుత్వ అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు పథకానికి స్థానిక రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థిని వి.ఉదయశ్రీ జాతీయ స్థాయిలో మొదటిస్థానంలో ఎంపికైనట్లు కళాశాల కరస్పాడెంట్ డికె.బద్రినారాయణ తెలిపారు. ఉదయశ్రీ ఇంటర్‌లో ఎంఈసీ గ్రూపులో 1000కు గాను 978 మార్కులతో అవార్డును సాధించారన్నారు. సెప్టెంబర్ 2న డిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రతిభ అవార్డుతో పాటు రూ.60వేల నగదును అధికారుల చేతుల మీదుగా అందుకోనున్నారని తెలిపారు. విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్స్‌పాల్ రమేష్‌బాబు అభినందించారు.



ఘనంగా నువకాయ్ ఉత్కల ఉత్సవం

ప్రజాశక్తి-క్యాంపస్:జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నువ్వక్కాయ్ ఉత్కల ఉత్సవాన్ని అత్యంత వైభవంగా విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇనిస్టిట్యూషన్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్ బెహరా విచ్చేశారు. ఉత్కల ప్రదేశంలో ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహిస్తారని, ఈ విశ్వవిద్యాలయంలో ఉత్కల వాతావరణం విద్యార్థుల ద్వారా కనిపిస్తుందని హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్స్ డాక్టర్ ప్రదీప్ కుమార్ భాగ్ సాహిత్య విభాగ ఆచార్యులు, డాక్టర్ సంతోష్ మాంఝీ సహాయకాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ:మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధనుంజయులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని, విద్యతోపాటు క్రీడల ఆవశ్యకతను విద్యార్థులు తెలియజేశారు.

ప్రముఖ భరతనాట్య నాట్య గురు దేవేంద్ర పిళ్లైకి తెలుగు భాషా పురస్కారం



ప్రజాశక్తి - క్యాంపస్ : యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులకు ఇచ్చే తెలుగు భాషా పురస్కారానికి తిరుపతికి చెందిన ప్రముఖ నాట్య గురు శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విశ్రాంత భరతనాట్య అధ్యాపకులు డా. కె దేవేంద్ర పిళ్లై ఎంపికైనట్లు భాషా సాంస్కృతిక శాఖ వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బుద్ధ సర్క్యూట్ మోటార్‌సైకిల్ యాత్రకు స్వాగతం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : శుక్రవారం సాయంత్రం త్రిసేనల లార్డ్ బుద్ధ సర్క్యూట్ మోటార్‌సైకిల్ యాత్రకు రాహుల్ పాటిల్, కన్వీనర్‌గా నాయకత్వం వహించి, తిరుపతి కలెక్టరేట్ వద్ద స్వాగతం పలికారు. ఈ యాత్రలో భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన త్రిసేనల అధికారులు, బిమ్‌స్టెక్ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. యాత్ర ద్వారా భగవాన్ బుద్ధుని శాశ్వత సందేశమైన శాంతి, కరుణ, సౌభ్రాతృత్వంను భారతదేశం అంతటా వ్యాపించేటట్లు చేసే ప్రయత్నం జరుగుతోంది. బుద్ధ సర్క్యూట్ పేరుతో పురాతన సాంస్కృతిక, ఆధ్యాత్మిక మార్గాలను పున: అన్వేషించడానికి ఈ మోటార్‌సైకిల్ యాత్ర ఉపకరిస్తోంది. ఈ యాత్రకు విదేశాంగ మంత్రిత్వ శాఖ, గృహ మంత్రిత్వ శాఖ, ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నలందా యూనివర్సిటీ, బిమ్‌స్టెక్ సెక్రటేరియట్ మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశం యొక్క నాగరికతా ఐక్యత, ప్రాంతీయ సాంస్కృతిక దౌత్యం పట్ల ఉన్న దృష్టిని ప్రతిబింబిస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, పర్యాటక అధికారి జనార్ధన రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి భరత్ కుమార్ రెడ్డి, సాంస్కృతిక శాఖ ప్రతినిధి మునికుమార్‌లు పాల్గొన్నారు.

తిరుమలలో ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో సమీక్ష

ప్రజాశక్తి - తిరుమల: తిరుమలలో ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడు తూ తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్, ఎరువులు తయారు చేయడం కోసం టీటీడీ అండ్ ఐఓసీఎల్ భాగస్వామ్యంతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజన అవసరం లేకుండా ఏవిధంగా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయగలమో అలాంటి పద్ధతులను అన్వేషించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్ ఖలే, బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారమని పేర్కొన్నారు. త్వరలో టీటీడీకి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, ఈఈ సుధాకర్, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్, శాస్త్రవేత్తలు సందీప్ అసోలేకర్, బౌ నిపుర్తే తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ధార్మిక ప్రాజెక్టులపై సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని ధార్మిక ప్రాజెక్టుల పని తీరుపై టీటీడీ ఈవో జె.శ్యామలరావు శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర స్థాయి కాంపిటీషన్లు నిర్వహించాలని, అందుకు ముందస్తుగా ఆడిషన్లు చేపట్టాలని సూచించారు. టీటీడీ ఆలయాలలో నిత్యం భక్తి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గిరిజన ప్రాంతాలలో శ్రీనివాస కల్యాణాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జేఈఓ వీరబ్రహ్మం, ఇతర ప్రాజెక్టుల అధికారులు పాల్గొన్నారు.

స్వామిత్వతో ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్వామిత్వ కార్యక్రమం ద్వారా గ్రామ కంఠాల్లో ఉండే ఇళ్లకు ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలను అందించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలాదేవి తెలిపారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం గూడూరు, చిల్లకూరు, కోట మండలాల ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫేజ్-2 కింద జిల్లాలో 400 గ్రామాలు ఎంపికయ్యాయని, ఆరు నెలల్లో రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి క్యూజిఐఎస్ సాఫ్ట్వేర్ లో వెక్టలైజేషన్ ప్రాపర్టీ చేయాలని సూచించారు. 36 కాలమ్స్ ద్వారా వివరాలు సేకరించి ఆర్ఆర్ ద్వారా ధ్రువీకరణ పత్రాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. గూడూరు మండలంలో 13 రెవెన్యూ గ్రామాలు స్వామిత్వ సర్వేకు ఎంపికైనట్లు తెలిపారు. సెప్టెంబర్ 4వ తేది లోగా ప్రక్రియ పూర్తిచేసి ఫిబ్రవరి నాటికి ప్రాపర్టీ కార్డులు అందించాలన్నారు. 7వ తేది నుంచి గూడూరు మండలంలో ఉన్న ఎస్టీలకు ఆధార్ కార్డు లేని వారికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆధార్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. బర్త్ సర్టిఫికేట్ లేకపోయిన డొమసైల్ సర్టిఫికేట్ తీసుకుంటే ఆధార్ కార్డు తీయడం జరుగుతుందని తెలిపారు. 7వ తేది నుంచి ప్రతి సచివాలయంలో ఆధార్ క్యాంపు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గూడూరు ఎంపీడీఓ మధుసూదన్రావు, డిప్యూటీ ఎంపీడీఓ మోహన్, కోట ఇన్చార్జి ఎంపీడీఓ వేణు, చిల్లకూరు ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు, స్వామిత్వ జిల్లా నోడల్ అధికారి ఎం.రాజశేఖర్‌రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు, శుక్రవారం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్లా, ఇతర డీన్లు ప్రొ.పి.వెంకట్రావు, ప్రొ.రాజగోపాలన్, ప్రొ.కృష్ణేశ్వర ఝా, విద్యార్థులు ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ముస్తాక్ అహ్మద్, ఫిజికల్ డైరెక్టర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ మల్లికార్జునరావు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ క్రీడల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షులుగా, ముఖ్య అతిథులుగా క్రీడా భారతి జిల్లా అధ్యక్షులు శ్రీ వేంకటేశ్వర ప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలోశైక్షిక సంకాయ ప్రముఖులు బ్రహ్మశ్రీ గోళి సుబ్రహ్మణ్యం శర్మ వసతి గృహ సంక్షేమ అధికారి ఉమేష్, షడంగీ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ రాజు ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లాలో క్రీడా ప్రతిభ అవార్డులలో 258 పాయింట్లు నమోదు చేసి తిరుపతి రూరల్ మంగళం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం ట్రెండ్స్ ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మురళి, రాజశేఖర్‌లు తెలిపారు. శుక్రవారం మంగళం ట్రెండ్స్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ బాబు ఆధ్వర్యంలో క్రీడా ప్రతిభ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఏపీసి గౌరీ శంకర్రావు, సీఎంవో సురేష్, డిఎస్‌డిఓ శశిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంపికైన ఐదు పాఠశాలలకు ప్రతిభా పురస్కారాలతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అవార్డుల కోసం కృషిచేసిన పీడీలు రామకృష్ణ, సాంబశివరావు, సురేష్, రూపలతలను అభినందించారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళం ట్రెండ్స్ విద్యార్థులకు పలు క్రీడలను నిర్వహించారు. గత ఏడాది స్కూల్ గేమ్స్‌లో జూడోలో జాతీయస్థాయి, బేస్బాల్, సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను ఉపాధ్యాయులు అందించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలలో కూడా పాల్గొని రాష్ట్రానికి, జిల్లాకు, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, చంద్రశేఖర్, రమణయ్య, సుభాష్ చంద్ర దాస్, సుబ్రహ్మణ్యం, వరలక్ష్మి, జీవరత్న, హిమబిందు, శారద, శైలజ రాణి, మాధవి, వాసవి, పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడేతో దోమలకు చెక్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్‌ల ఆదేశాల మేరకు ఆరోగ్యాధికారి డిఎస్ వెంకటేశ్వర్లు మండల పరిధిలోని గోవిందప్ప నాయుడు కండ్రిగలో దోమల ద్వారా వ్యాప్తి చెందే జ్వరాలు, ఫ్రైడే డ్రైడే, పరిసరాల పరిశుభ్రతలపై శుక్రవారం గ్రామస్తులకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, టీచర్లు, ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

ప్రజాశక్తి -కోట: కోట మండలంలో వివిధ గ్రామాల నుండి గణనాథులను శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. యువత తప్పెట్లు తాళాలతో కేరింతల కొడుతూ జై బోలో గణేష్ మహరాజ్ కి జై అను నినాదాలతో శ్రీనివాసస్రతం సముద్ర తీరానికి తరలి వెళ్లారు.

బుచ్చినాయుడు కండ్రిగలో ఐదు రోజులపాటు చవితి వేడుకలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో వినాయక చవితి సందర్భంగా బీసీ కాలనీ, ఈబీసీ కాలనీ, బస్టాండ్ ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గణేష్ యువజన సంఘం వారు తెలిపారు. శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినాయక చవితి కమిటీ చంద్రయ్య శేఖర్, శివమణి, వర్ధన్, సందీప్, దివాకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :పుత్తూరు రూరల్ మండలం, రామక్రిష్ణాపురం గ్రామపంచాయతీలో రేషన్ కార్డుదారులకు, స్మార్ట్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పంపిణీ చేశారు.

మున్సిపాలిటీ, మొదటివార్డ్, మిట్టపల్లూరు రేషన్ షాప్‌లో 726 స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం రాష్ట్ర వన్నీయకుల క్షత్రీయ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి సచివాలయ అధికారులతో కలిసి పంపిణీ చేశారు.

జయశ్రీ శ్యామ్‌లాల్‌ను పరామర్శించిన ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వైసిపి రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి శ్యామ్‌లాల్ సతీమణి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ మాజీ డైరెక్టర్ జయశ్రీశ్యామ్‌లాల్ తిరుపతి ఆస్టర్ నారాయణాద్రిలో అనారోగ్యంతో ఐసియులో చికిత్స పొందుతున్నారు. స్పైనల్ డిస్క్ శస్త్రచికిత్స అనంతరం మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆమెను పరామర్శించారు. త్వరితగతిన కోలుకుంటారని ఆమెకు ధైర్యం చెప్పారు.